# భూటాన్ రాజు మరియు రాణి భారత అధికారిక పర్యటన (జనవరి 6-10, 2014)

జనవరి 4, 2014

భూటాన్ రాజు, గౌ. జీగ్మే ఖేసర్ నమ్గ్యెల్ వఙ్చుక్ మరియు రాణి గౌ. జెత్సున్ పెర్మ 6-10 జనవరి, 2014 లలో భారత్ లో అధికారిక పర్యటన చేయనున్నారు. భూటాన్ రాజు తో వచ్చే డెలిగేషన్ లో వారి విదేశీ మంత్రి, గృహ మంత్రి, మరియు ఆర్థిక వ్యవహారాల మంత్రి కూడా వున్నారు.

గౌ. భూటాన్ రాజును భారత్ రాష్ట్రపతి భారత్ కు ఆహ్వానించారు మరియు రాష్ట్రపతి నివాసము లో రెండు దశాబ్దాల తరువాత పునరుద్ధరించ బడిన ద్వారకా సూట్ లో విడిది చేయబోయే మొదటి విదేశీ రాష్ట్రాధిపతి భూటాన్ రాజు గారే.

భారత్ పర్యటనలో, భూటాన్ రాజు భారత రాష్ట్రపతి ని కలుస్తారు. ఉప రాష్ట్రపతి, ప్రధాన మంత్రి, యూపీఏ చైర్ పర్సన్, ఆర్థిక మంత్రి, విదేశీ మంత్రి, గృహ మంత్రి, మరియు ప్రతిపక్ష నాయకుడు, జాతీయ భద్రత సలహాదారు మరియు విదేశాంగ కార్యదర్శి భూటాన్ రాజు ను వెళ్ళి కలుస్తారు.

భారత్ మరియు భూటాన్ ల మధ్య వున్న ప్రత్యేకమైన సంబంధాలు గట్టి స్నేహముతో, గాఢమైన గ్రహింపు తో మరియు పరస్పర నమ్మకము తో మేళవించబడి వున్నవి. రెండు

దేశముల మధ్య వున్న గట్టి ద్వైపాక్షిక సంబంధాలు మరింత గట్టి బడటానికి మరియు విస్తరించటానికి భూటాన్ రాజు పర్యటన మరింత దోహద పడగలదు.

న్యూ ఢిల్లీ

జనవరి 4, 2014